## క్లుప్తంగా

### నేడు గడప గడపకు మన ప్రభుత్వం

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ఉప్పలపాడు సచివాలయ పరిధిలో గురువారం సాయంత్రం 4 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సీహెచ్ రామచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, వలంటీర్లు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

### వైభవంగా శివ ముక్కోటి వేడుకలు



కె.ఉప్పలపాడులో ప్రత్యేక అలంకరణలో మల్లికార్జునస్వామి

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలం కె.ఉప్పలపాడు గ్రామంలోని మల్లికార్జునస్వామి ఆలయంలో బుధవారం శివముక్కోటి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివుడికి అన్నంతో అభిషేకం నిర్వహించి పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఏటా శివ ముక్కోటి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు ఎస్.రాఘవేంద్ర శర్మ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

### బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

హనుమంతునిపాడు: మండల పరిధిలోని మహమ్మందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి జూన్‌లో బదిలీ పై వివిధ మండలాలకు వెళ్లిన ఉపాధ్యాయులు మణిరాజు, కె. నారాయణ, ఉమామహేశ్వరిలను పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఇంగ్లిష్ ఉపాధ్యాయులు మణిరాజు, సైన్సు ఉపాధ్యాయురాలు ఉమామహేశ్వరి, సోషల్ ఉపాధ్యాయుడు కె.నారాణలకు ముందుగా అభినందనలు తెలిపారు.

### ఘనంగా శివముక్కోటి పూజలు



ప్రత్యేక అలంకరణలో అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి

టంగుటూరు: శివముక్కోటి, ఆరుద్రోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్ములపాలెం అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేర ఆలయంలో అర్చకులు స్వామివారికి పచామృత, అభిషేకాలు, అన్నాభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారిని భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. రాత్రికి స్వామివారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు.

### విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

కనిగిరి రూరల్: వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం ప్యాడ్‌లు, పెన్నులు, నోట్ బుక్‌లు పంపిణీ చేశారు. వనితా క్లబ్ అధ్యక్షురాలు కోటా వెంకట సుధారాణి ఆధ్వర్యంలో కోటా నాగేంద్రబాబు సహకారంతో అందచేశారు. నాయకులు వెలుగూరి చంద్ర శేఖర్, ఆర్‌సీ వెంగళరావు గుప్తా, రాచర్ల నరేష్, మునగా ఉమా శివలక్ష్మి, వాలిచర్ల వెంకటేశ్వర్లు, కొప్పరపు సత్యాలు, శ్రీరామ్ మురళీ, చెక్కా బాలకృష్ణ పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్ర



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



జరుగుమల్లిలో విజేతలతో ఎంపీడీఓ జలజాక్షి, ఎంఈఓలు

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే, ఎన్జీరంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఎమ్మెల్యే బుర్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌ను క్రీడా శక్తిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యంగా తెలిపారు. విద్యార్థులకు, యువతకు నాణ్యమైన విద్యతో పాటు, క్రీడా నైపుణ్యాన్ని పెంపుదల చేస్తున్నట్లు చెప్పారు. సచివాలయ స్థాయిలో నుంచి రాష్ట్ర స్థాయి వరకు జరిగే పోటీల్లో రూ12 కోట్ల విలువైన బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు. క్రీడలతో మంచి ఆరోగ్యంతో పాటు, మానసిక ఉల్లాసం కల్గుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజు, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, జడ్పీటీసీ ఓకేరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, తమ్మినేని సుజాత, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎస్‌కే జిలాని, భవనం కృష్ణారెడ్డి, చింతం శ్రీను, ఎస్‌కే ఖాజా, లింకన్, మీరావలి, పార్టీ మండల అధ్యక్షులు జీ బొర్రారెడ్డి, సతీష్ చౌదరి, ఎస్వీ గోవర్ధన్‌రెడ్డి, పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, కౌన్సిలర్లు పులి శ్రీను, దేవకి రాజీవ్, శ్రీరాం సతీష్, పసుపులేటి దీప, దాసరి మురళీ, పండ్ల ఖాదర్, రామనబోయిన శ్రీను, నక్కా రామకృష్ణా, దేవరాజ్, సీహెచ్ కిషోర్, ఆజాద్, సయ్యద్ నాయబ్ రసూల్, మాజీ ఎంపీటీసీలు జాని, సుబ్బారెడ్డి, మన్సూర్, చంటి, శ్రీరాములరెడ్డి, నాగూర్‌బీ, భారతీ, మున్నా, పీడీ లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే బుర్రా వాలి బాల్, కబడ్డీ, షటిల్ క్రీడలను ఆడి క్రీడా కారులను ఉత్సాహ పరిచారు.

పామూరు: మండలంలోని 19 గ్రామ సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగుతున్నాయి. వైఎస్సార్ క్రీడామైదానంలో క్రికెట్ పోటీలకు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు హాజరయ్యారు. బొట్లగూడూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో జరిగిన బ్యాడ్మింటన్ పోటీలు ఉత్కంఠగా సాగాయి. క్రీడలను తహసీల్దార్ ఆవుల సురేష్, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, ఈఓపీఆర్‌డీ కేఎల్.శ్రీనివాసరావులు పర్యవేక్షించారు.

హనుమంతునిపాడు: మండలంలో ఆడుదాం ఆంధ్ర పోటీలు ఉత్సాహంగా సాగాయి. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బాల్ బ్యాడ్మింటన్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఇన్‌చారిజ ఎంపీడీఓ జీవీ కృష్ణారావు, ఎంఈఓలు ఎస్.రమణయ్య, జి.పెద్దిరాజు, కార్యదర్శులు, వీఆర్వోలు క్రీడల నిర్వహణను పరిశీలించారు. క్రీడాకారులకు భోజనం వసతి, తాగునీటి వసతి ఏర్పాటు చేశారు.

సీఎస్‌పురం(పామూరు): ఆడుదాం ఆంధ్రా పోటీలు క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు అన్నారు. మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో బుధవారం ఆడుదాం ఆంధ్రా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. క్రీడలను తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీఓ రామచంద్రరావు, ఈఓపీఆర్‌డీ కే.సుందరరామయ్య, ఎంఈఓలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

పీసీపల్లి: మండలంలోని 13 సచివాలయాల పరిధిలో కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు. పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**క్రీడలతో యువతలో పోటీతత్వం**

కొండపి(సింగరాయకొండ): క్రీడలతో యువతలో పోటీతత్వం పెరిగి, మానసికంగా బలంగా ఉంటారని ఎంపీడీఓ రమణమూర్తి పేర్కొన్నారు. కొండపి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆడుదాం ఆంధ్ర వాలీ బాల్ పోటీలను ఎంపీడీఓ పర్యవేక్షించారు. పాఠశాలల పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో బుధవారం ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆటల పోటీలు నిర్వహించారు. మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఇండోర్ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఉత్కంఠగా సాగాయి. మండల అధికారులు, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

జరుగుమల్లి: మండలంలోని కె.బిట్రగుంట సచివాలయ పరిధిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతలకు షీల్డ్‌లను ఎంపీడీఓ కె.జలజాక్షి బుధవారం అందజేశారు. ఎంఈఓలు బత్తల నాగేంద్రవదన్, డోలా శ్రీనివాసులు, హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, కేజీబీవీ ప్రిన్సిపాల్ నాదెండ్ల స్రవంతి, సచివాలయ కార్యదర్శి షఫీ, పీఈటీలు పి.శ్రీనివాసులు, ప్రసాద్ పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను పంచాయతీ కార్యదర్శి షేక్ జబీనా ప్రారంభించారు. సూర్య, చందు జోడీపై షమీర్, మస్తాన్‌బాబు టీం విజయం సాధించింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను తిలకించారు. సర్పంచ్ తాళ్లూరి ఆశీర్వాదం, సచివాలయ సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షటిల్ బ్యాడ్మింటన్



సీఎస్‌పురంలో క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు



పీసీపల్లిలో కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు



హెచ్‌ఎంపాడులో బాల్ బాడ్మింటన్‌లో తలపడుతున్న క్రీడాకారులు



సీతారాంపురంలో ఖోఖో పోటీలు



బొట్లగూడూరులో బ్యాడ్మింటన్ ఆడుతున్న క్రీడాకారులు



మర్లపాడులో షటిల్‌బ్యాడ్మింటన్ ఆడుతున్న జట్లు, తిలకిస్తున్న అభిమానులు

# డబుల్, దొంగ ఓట్లను తొలగించండి

- ఆర్డీఓను కలిసి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే బుర్రా



ఆర్డీఓతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: నియోజకవర్గంలోని డబుల్, దొంగ ఓట్లను గుర్తించి పార్టీలకతీతంగా తొలగించాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్‌ని బుధవారం పీసీపల్లి, కనిగిరి పార్టీ నాయకులతో వెళ్లి కలిశారు. నియోజకవర్గంలో పామూరు, పీసీపల్లి మండలాల్లో అత్యధికంగా డబుల్, త్రిపుల్ ఓట్లు ఉన్నాయని, వాటిని గుర్తించి పార్టీలకతీతంగా తొలగించాలని కోరారు. డబుల్ ఓట్లు ఉన్నవారు ఏ పార్టీ వారివైనా తీసివేయాలన్నారు. పీసీపల్లి మండలం గుదేవారిపాలెంలో సుమారు 270 ఓట్లు డబల్ ఓట్లు ఉన్నాయని తెలిపారు. గుంటూరు, గుదేవారిపాలెం, బొమ్మిరెడ్డి పల్లి గ్రామాల్లో ఉన్నాయని సాక్ష్యాధారాలతో సహా ఓటర్ల జాబితాను అందచేశారు. ఓటర్ ఐడీ కార్డు, ఆధార్ కార్డు అడ్రస్ కూడా గుంటూరు నియోజకవర్గంలో ఉన్నాయని, మళ్లీ వారికి గుదేవారిపాలెంలో ఓటు ఎలా ఉంటుందని అడిగారు. కొందరు బీఎల్వోలు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. దీంతో స్పందించిన ఆర్డీఓ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. గుదేవారిపాలెం ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి పెట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటానని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఎస్ రంగనాయకులరెడ్డి, జి.బొర్రారెడ్డి, జెడ్పీటీసీ ఓకేరెడ్డి, చెరుకూరి సతీష్ చౌదరి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలతో స్వయం సంవృద్ధి సాధించాలి



గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలవద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పామూరు: ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకుని స్వయం సంవృద్ధి సాధిచాలని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. మండలంలోని తూర్పుకోడిగుడ్లపాడు, నుచ్చుపొద పంచాయతీల్లో బుధవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలను డిజిటల్ ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. రైతులకు ప్రభుత్వాలు అందజేస్తున్న ఆధునిక వ్యవసాయ పనిముట్లపై డెమోద్వారా వివరించారు. ముందుగా మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈఓపీఆర్‌డీ కేఎల్.శ్రీనివాసరావు, తూర్పు కోడిగుడ్లపాటు సర్పంచ్ దారపనేని కొండబాబు, నుచ్చుపొద ఉపసర్పంచ్ గోళ్ల వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లు పంపిణీ



జరుగుమల్లిలో కుష్ఠు బాధితులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

జరుగుమల్లి: కుష్ఠును సామాజిక సమస్యగా చూడాలని జరుగుమల్లి పీహెచ్‌సీ సూపర్‌వైజర్ పి.వెంకటేశ్వరరావు సూచించారు. జరుగుమల్లి బీసీ కాలనీలో వైద్య సిబ్బందితో కలిసి కుష్ఠు బాధితుల గుర్తింపు సర్వేలో పాల్గొన్నారు. చర్మం పై స్పర్శ లేని మచ్చలు, మందమైన మెరిసే జిడ్డు గల చర్మం తదితర లక్షణాలు ఉన్న వారు పీహెచ్‌సీలో పరీక్ష చేయించుకోవాలని సూచించారు.

గుడ్లూరు: క్షయ వ్యాధితో బాధపడుతున్న 12 మంది వ్యాధిగ్రస్తులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మారుతీరావు బుధవారం పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మారుతీరావు మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి నయమవుతుందన్నారు. మందులు వాడుతున్న క్షయవ్యాధిగ్రస్తులు పోషకాహార లేమితో ఇబ్బందులు పడకుండా ఉండటానికి ప్రభుత్వం వారికి ప్రతి నెలా పోషక విలువలున్న ఆహారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ భాస్కరరావు, కావలి టీబీ యూనిట్ వైద్య సిబ్బంది షరీఫ్, హెల్త్ అసిస్టెంట్ సుల్తాన్‌బాషా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా మందులు

- డీఎంహెచ్‌ఓ



ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఐఎంహెచ్‌ఓ మాధవీలత

జరుగుమల్లి: దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు డీఐఎంహెచ్‌ఓ డాక్టర్ మాధవీలత పేర్కొన్నారు. మండల కేంద్రమైన జరుగుమల్లి పీహెచ్‌సీని బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం నందనవనంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి కె.కావ్యకు పలు సూచనలిచ్చారు. 64 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ చంద్రశేఖర్, ఏఎన్‌ఎం ప్రమీల, హెప్సీబా, విజయ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంది పంటకు మద్దతు ధర



కంది పంట కనీస మద్దతు ధర పత్రికను ఆవిష్కరిస్తున్న అధికారులు

పీసీపల్లి: కంది పంటను సాగు చేసిన రైతుకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం ఆదుకుంటుందని వ్యవసాయాధికారి వెంకటస్వామి తెలిపారు. స్థానిక ఆర్‌బీకే పరిధిలో రైతులతో కంది పంట కొనుగోలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది పంట క్వింటా రూ. 7000 మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. అలాగే గోనె సంచులకు గాను క్వింటాకు రూ.3.36, లేబర్ చార్జీలు రూ. 22 రైతు ఖాతాకు జమ చేస్తుందన్నారు. రైతులు ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధర కన్నా తక్కువగా ఇచ్చి దళారుల చేతిలో మోసపోవద్దన్నారు. అనంతరం కంది మద్దతు ధరకు సంబంధించిన పత్రికను ఆవిష్కరించారు. పీఏసీఎస్ అధికారులు బింగినిపల్లి పాచ్చా హుస్సేన్, శ్రీనాద్, ఏఈఓ పుల్లయ్య, ఆర్‌బీకే సిబ్బంది, వీఏఏబీ చైర్మన్ ఎస్ వెంకటరెడ్డి, రైతు మిత్రలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- సంక్రాంతి తర్వాత సీఎం కనిగిరి పర్యటన
- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



ఎస్‌హెచ్‌జీ గ్రూపుల యూనిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: మహిళా పక్షపాతి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైకేపీ కార్యాలయంలో వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో వివిధ రకాల పథకాలకు సంబంధించి నియోజకవర్గంలో రూ.31.871 కోట్ల విలువైన యూనిట్లను ఎమ్మెల్యే బుర్రా చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు జీవనోత్పాదకాల పథకాలను సద్వినియోగం చేసుకుని మహారాణులుగా ఉండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. డీఆర్‌డీఏ పీడీ తేళ్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, రుణాలు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. బ్యాంక్ లింకేజీ ద్వారా ఏడాదికి రూ.2వేల కోట్ల రుణాలుగా అందచేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో 56 వేల మంది ఎస్‌హెచ్‌జీ గ్రూపుల ద్వార లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సుజాతరెడ్డి, జి.బొర్రారెడ్డి, ఏరియా కో ఆర్డినేటర్ కత్తి కళ్యాణ్, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జున రావు, ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

**సంక్రాంతి తర్వాత సీఎం పర్యటన**

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్రాంతి తర్వాత కనిగిరిలో పర్యటిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. వైఎస్సార్ ఆసరా లేదా చేయూత పథకాలను కనిగిరిలో సీఎం ప్రారంభిస్తానని చెప్పినట్లు వెల్లడించారు.

## ఈనాడు పత్రిక మాపై తప్పుడు ప్రచారం

- ఎమ్మెల్యే బుర్రాకు వలంటీర్ల వినతి

కనిగిరి రూరల్: 'సార్.. మేం ప్రభుత్వానికి విధేయులం .. మా సమస్యలు పరిష్కరించమని అడుగుతున్నాం తప్పా.. ప్రభుత్వ కార్యక్రమాలను బాయ్‌కాట్ చేయడం లేదు. సమ్మె చేయడం లేదు. కావాలని ఈనాడు పత్రికలో తప్పుడు, అసత్య ప్రచార వార్తలు రాస్తున్నారంటూ' కనిగిరి ప్రాంతం వలంటీర్ల సంఘ నాయకులు బుధవారం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌కు తెలిపారు. స్థానిక ప్రభుత్వ కళాశాల ఆవరణలో జరుగుతున్న క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే బుర్రాను వలంటీర్ల సంఘనాయకులు డి.కోటిరెడ్డి, సునీల్, కుమార్, సయ్యద్, ప్రభుదాస్ తదితరులు కలిసి వినతిపత్రం అందచేశారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

వెలిగండ్ల: పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని రాళ్లపల్లి సచివాలయ పరిధిలోని వెదుళ్లచెరువు గ్రామ పంచాయతీలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బుర్రా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బుక్‌లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రతి ఒక్కరికీ సొంతిల్లు ఉండాలన్న లక్ష్యంతో నివేశనాస్థలం మంజూరుచేసి కాలనీలు కూడా మంజూరుచేసి సొంతింటి కలను సాకారం చేస్తున్న ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కాలనీల నిర్మాణాలు చేపట్టిన వారంతా త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేస్తే బిల్లులు త్వరితగతిన లబ్ధిదారులకు చెల్లిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సచివాయం నిధులు రూ..20 లక్షలతో ప్రాధాన్యతా క్రమంలో పనులను చేపట్టి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వచ్చే నెల నుంచి పింఛన్ రూ.3 వేలు వస్తుందని తెలిపారు. అభ్యున్నతికి పాటుపడిన సీఎం జగన్‌ను మరోమారు ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి కుటుంబం వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలన్నారు. తొలుత గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సర్పంచ్ పెరుగు తిరుపతమ్మ, మెడికల్‌బోర్డ్ రాష్ట్ర సభ్యులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, ఆరెకటిక రాష్ట్ర చైర్మన్ దాదాకుమారి లక్ష్మి, ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి కే.పద్మావతి, సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, మోదుపల్లి ఎంపీటీసీ వెంకట గురవయ్య, నాయకులు బ్రహ్మయ్య, నాయకులు వై.నాగూర్ యాదవ్, జంద్రపల్లి జైపాల్, టి.నాని, గంజి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణస్థాయి నుంచి బీజేపీ బలోపేతం



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శీనారెడ్డి

సీఎస్‌పురం(పామూరు): బీజేపీని గ్రామీణస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు శక్తి వంచన లేకుండా పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో బుధవారం పార్టీ సమావేశం కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి కొండిశెట్టి వెంకట రమణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయిలో మండల కమిటీల నిర్మాణం, పోలింగ్‌బూత్ కమిటీల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఇండ్లా వెంకట సత్యం, జిల్లా నాయకులు ఎస్.శ్రీనివాసరావు, నరాల శ్రీనివాస్, పామూరు, కనిగిరి, కనిగిరి రూరల్, పీసీపల్లి, వెలిగండ్ల, హనుమంతునిపాడు మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఇసుక వేలం రికార్డుల పరిశీలన

జరుగుమల్లి: రాష్ట్ర సమాచార హక్కుల కమిషన్ అనుమతితో అర్జీదారులు జరుగుమల్లి పోలీస్ స్టేషన్‌లో 2020-21వ సంవత్సరంలో ఇసుక వేలానికి సంబంధించిన రికార్డులు బుధవారం తనిఖీ చేశారు. ఎస్సైగా రజియా సుల్తానాబేగం పనిచేస్తున్న సమయంలో అవినీతి చోటుచేసుకుందని అర్జీదారులు ఆరోపించారు. ఈ విషయమై గతంలోనే కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. జరిమానా సొమ్ము ఏమైందో తేలాల్సి ఉందన్నారు.